# పత్రికా ప్రకటన

తేది.22.07.2017.

## ప్రాసిక్యూటర్లు, పోలీస్ అధికారుల సమన్వయ సదస్సు

వ్యవస్థలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులు, న్యాయ వ్యవస్థలో క్రొత్తగా వస్తున్న చట్టాలు, వాటిని అమలు పరిచే విధానాల గురించి ప్రాసిక్యూటర్లు మరియు పోలీస్ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో పరస్పరం చర్చించుకుని సహకారం అందించుకోవడం తద్వారా అవగాహన పొందేందుకు ది.22.07.2017న ఎమర్జింగ్ లీగల్ ట్రెండ్ పేరున సదస్సును నిర్వహించడం జరిగింది.

గవర్నరుపేటలోని శ్రీరామా పంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఈ సదస్సుకు న్యాయశాఖ మంత్రి వర్యులు శ్రీ కొల్లు రవీంద్ర గారు ముఖ్య అతిధిగా మరియు నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్, జాయింట్ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ శ్రీ బి.రామకోటేశ్వరరావు, లా & ఆర్డర్ 1 డిసిపి శ్రీ డా.గజరాజ భూపాల్ ఐపిఎస్, లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతి రాణాటాటా ఐపిఎస్ హాజరయ్యారు.

మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర గారు మాట్లాడుతూ... నిత్యం పెరుగుతున్న కేసులు, మారుతున్న విధానాల నేపధ్యంలో అవగాహన పెంపొందించుకోవాలని, ఇటు దర్యాప్తు అధికారులు మరియు ప్రాసిక్యూటర్లు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు భాద్యత తీసుకుని పోలీసులు పెట్టిన కేసులు త్వరితంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని, అలాగే పోలీసులు దర్యాప్తు జరిపే విధానం, చార్జిషీటు ధాఖలు వంటి సమాయాల్లో లోపాలు లేకుండా బాధ్యతగా కృషి చేయాలని, తద్వారా నేరస్థులకు శిక్షలు పడాలన్నారు.

కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం క్రైమ్ చాలా వేగవంతంగా మార్పు చెందుతున్న నేపథ్యంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకోవాలన్నారు. ప్రాసిక్యూషన్ మరియు పోలీస్ అధికారులు కలసి సంయుక్తంగా ఇటువంటి సదస్సులు నిర్వహించడం ద్వారా, చట్టాలో వస్తున్న మార్పులు, అనేక సందేహాలు నివృత్తి చేసుకోవడం, న్యాయపరమైన చిక్కుల గురించి మరియు క్రొత్త విషయాలు గురించి తెలుసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు.

కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ శ్రీ బి.రామకోటేశ్వరరావు గారు మాట్లాడుతూ... చట్టంలో చిన్నపాటి లోపాలను ఆసరాగా చేసుకుని కొంత మంది నేరస్థులు తప్పించుకునేందుకు వీలులేకుండా పోలీసులు-న్యాయవాదులు కలసి చర్చించుకోవడం ఆయా లోపాలను సరిదిద్దుకుని అవగాహన పెంపొదించుకునేందుకు ఇటువంటి సదస్సులు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనంతగా నగరంలో పోలీస్ మరియు న్యాయ శాఖల మధ్య సహకారం అదే విధంగా సమన్వయం చాలా మెరుగ్గా ఉందన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ప్రాసిక్యూటర్లు, కోర్టుమానిటరింగ్ సిస్టం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --